క్లుప్తంగా

స్వచ్ఛతపై ప్రతిజ్ఞ



జల్‌పల్లిలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ అధికారులు

పహాడీషరీఫ్: సెప్టెంబర్ 17వ తేదీ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి జి.వెంకట్‌నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ బి.వెంకట్రామ్, ఇతర కార్యాలయ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. వారానికి రెండు గంటల చొప్పున ఏడాదిలో 100 గంటలు స్వచ్ఛ సంకల్పం నెరవేర్చడానికి కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జల్‌పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీరుద్దీన్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న నాయకులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ బీజేపీ-1 అధ్యక్షుడు భిక్షపతిచారి ఆధ్వర్యంలో బుధవారం సిర్లాహిల్స్‌లోని పార్టీ కార్యాలయం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూజ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.

అభినందనల వెల్లువ



ఉపాధ్యాయుడు పల్లపు భీమ్‌కు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

పహాడీషరీఫ్: ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరాంకాలనీకి చెందిన శ్రీ విద్యాభారతీ హైస్కూల్ ప్రిన్సిపాల్ పల్లపు భీమ్‌కు ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఎమ్మెల్యేను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంకర్, నాయకులు అఫ్జల్, యంజాల అర్జున్, బాబు, మారుతీ, శ్రీకాంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని సాయిరెడ్డి గూడకు చెందిన బీజేపీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు గొర్రెంక రామకృష్ణ బుధవారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సప్పిడి గోవర్ధన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆమె సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు టి.ఇందిరదేవేందర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.మేఘనాథ్‌రెడ్డి, నాయకులు గద్దగూటి శ్రీనివాస్, నరసింహా, మల్దేవుల బాలరాజ్, కొంగల శ్రీనివాస్, శేఖర్, రాములు, జంగయ్య, రాంచంద్రి, సోమయ్య, రవి పాల్గొన్నారు.

గోవు గరుక స్తంభం ఏర్పాటు అభినందనీయం

నాగోలు: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని శ్రీ ప్రసన్న మహంకాళి అమ్మవారి దేవాలయం బుధవారం గోసేవలో భాగంగా గోవు గరుక స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని మట్లాడారు. గోవు గరుక స్తంభం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గోమాత సేవలో అందరూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ మాడూరి వాసుగుప్తా, గుడిపాటి వేణమ్మ, పొట్టి సుదీప్నా, బలుస వాసంతి, హరి ప్రసాద్, హనుమంత్ రావు, గోపి కృష్ణ, వాసు గుప్తా పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

మహేశ్వరం నియోజకవర్గంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జెండాకు వందనం సమర్పించారు. ముందుగా భారతమాత, మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరవీరులను స్మరించుకున్నారు.



తుక్కుగూడ: స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేస్తున్నప్రత్యేకాధికారి శ్రీనివాస్, కమిషనర్ వాణి, సిబ్బంది



కందుకూరు: ఆర్డీఓ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



కందుకూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



మీర్‌పేట: కార్పొరేషన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ నాగమణి

మధ్యాహ్న భోజనంపై విచారణ చేపట్టాలి

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజునాయక్

మహేశ్వరం: మోడల్ స్కూల్‌లో పనిచేసే స్కావెంజర్ల జీతాల్లో అవకతవకలు, మధ్యాహ్న భోజన పథకంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు, యూత్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను బీఆర్‌ఎస్ నాయకులు సందర్శించి స్కావెంజర్ల జీతాల అవకతవకలు, మధ్యాహ్న భోజన పథకంలో జరుగుతున్న అవినీతిపై ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేశ్వరం మోడల్ స్కూల్‌పై గత మూడురోజుల నుంచి వివిధ దిన పత్రికలలో వస్తున్న వార్తలపై ప్రిన్సిపాల్ పూర్తిగా వివరణ ఇవ్వాలని కోరారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే, అప్పటి విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ప్రత్యేక చొరవతో మోడల్ స్కూల్ అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం మోడల్ స్కూల్‌లో ప్రతి పనిలో అవినీతి జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. స్కావెంజర్ల జీతాల్లో ప్రిన్సిపాల్ అవకతవకలకు పాల్పడినట్లు తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని, మధ్యాహ్న భోజన పథకంలో భారీ అవినీతి జరుగుతుందని పేర్కొన్నారు. స్కావెంజర్ల జీతాలు, మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి విచారణ చేపట్టి తప్పు చేసిన అవినీతి పరులను కఠినంగా శిక్షించి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపిని స్కూల్‌పై వస్తున్న అవినీతి ఆరోపణలపై నిలదీశారు. భవిష్యత్తులో మరిన్ని పొరపాట్లు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్, స్కూల్ ఉద్యోగులు పేర్కొనడంతో బీఆర్‌ఎస్ నేతలే శాంతించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కేసీ తండా మాజీ సర్పంచ్ మోతిలాల్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, నాయకులు దేవులనాయక్, కృష్ణాయాదవ్ పలువురు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీత



మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

హుడాకాంప్లెక్స్: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీత అన్నారు. బుధవారం సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి–సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు రక్తపోటు, డయాబెటీస్ పరీక్షలు చేశారు. గైనకాలజిస్టులు డా.శ్వేత, డా.అర్చన వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని, తమ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

దిల్‌సుఖ్‌నగర్: శ్రీరామకృష్ణపురంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్, పార్క్ ప్రాంగణంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ పాపారావు పాల్గొని మాట్లాడారు. పేదల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గీత, సాయికిరణ్, కుసుమ, నాయకులు ఉపేందర్‌రెడ్డి, కాలనీవాసులు సాయి కుమార్, శ్యామ్ సుందర్‌రావు, రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

బడంగ్‌పేట్: ఉద్యోగాలు లేక రోడ్డున పడుతున్న నిరుద్యోగ యువతకు పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు వల్లపు సుభాన్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇస్త్రీషాప్, కొబ్బరి బొండాల దుకాణం, చెప్పుల దుకాణం, టీ దుకాణాలు తదితర చిన్న షాపుల వద్ద నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీ అమ్ముకునే మోదీ దేశ ప్రధాని కావొచ్చు కానీ.. దేశంలో ఉన్నతంగా చదివిన యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇస్తలేరని ప్రశ్నించారు. మోదీ సార్ మీ బర్త్‌డేలు



నాదర్‌గుల్‌లో ఇస్త్రీ చేస్తూ నిరసన తెలుపుతున్న సుభాన్‌యాదవ్

ఆపి దేశంలో, రాష్ట్రంలో పెరిగిపోతున్న నిరుద్యోగ ఆత్మహత్యలు ఆపి నిరుద్యోగుల కోసం ఉద్యోగ మేళాను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్‌గౌడ్, సమా వరుణ్‌రెడ్డి, రవికాంత్‌గౌడ్, బంగారు మురళి, నవీన్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీఐ సీతారామ్

కందుకూరు: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ సీతారామ్ సూచించారు. బుధవారం మండలంలోని కొత్తగూడ పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, ర్యాగింగ్, ఫొటో మార్ఫింగ్, లోన్ యాప్స్ వంటి నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్ల వాడకంపై జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరాలు చాలా జరుగుతున్నాయని, ముఖ్యంగా ఫొటో మార్ఫింగ్ చేసి నేరాలు చేస్తున్నారని విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



మాట్లాడుతున్న సీఐ సీతారామ్

ఏదైనా సమస్య వస్తే వెంటనే 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. పోలీసులు నిరంతరం మీకు అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవి, విజయలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన జీపీఓలు

కందుకూరు: మండలానికి 16 మంది జీపీఓల(గ్రామ పాలన అధికారులు)కు బుధవారం తహసీల్దార్ గోపాల్ రెవెన్యూ గ్రామాలను కేటాయించారు. బాచుపల్లికి పాశం స్వాతి, దాసర్లపల్లికి యూ.మహేశ్, దెబ్బడగూడకు గంట కిరణ్‌కుమార్, ధన్నారంకు బి.యాదమ్మ, గూడూరుకు ఎర్ర కృష్ణ, గుమ్మడవెల్లికి జి.దశరథ, కందుకూరు-1కు కె.మాధవి, కందుకూరు-2కు బి.వెంకటనర్సింహారెడ్డి, లేమూరుకు పి.నాగరాజు, మీర్‌ఖాన్‌పేటకు ఎం.నాగరాజు, ముచ్చర్లకు ఎస్.సంతోష, నేదునూరు-1కు పి.శ్రీనివాస్, నేదునూరు-2కు పి.ప్రసన్న, పులిమామిడికి కె.శ్రీహరి, రాచులూరుకు ఎస్.ముత్యాలు, తిమ్మాపూర్‌కు జి.అరుణను నియమించారు.



కందుకూరులో తహసీల్దార్‌తో జీపీఓలు

అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం

బాధ్యుడిని శిక్షించాలని కులసంఘాల డిమాండ్

లింగోజిగూడ: లింగోజిగూడ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహాన్ని బుధవారం ఉదయం మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తి ధ్వంసం చేయడంతో కలకలం రేగింది విషయం తెలుసుకున్న పలు కుల సంఘాలు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేపట్టారు.విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాధ్యుడిపై కేసు నమోదు చేసి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో బేర బాలకిషన్, వెంకటరమణ, జగదీశ్, నాగరాజ్, అశోక్, పెంటయ్య, ఆనంద్ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అధికారి నగర్‌కు చెందిన ముఖేష్‌గా పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి స్టేషన్‌కు తరలించారు. ముఖేష్‌కు మతిస్థిమితం సరిగ్గా లేదని తల్లి పోలీసులకు తెలిపింది. గంజాయి మత్తులోనే గొడ్డలితో ధ్వంసం చేశాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.ధ్వంసమైన విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రభుత్వ అసమర్థతతోనే నిలిచిన సేవలు

ఎమ్మెల్యే సబితారెడ్డి

పహాడీషరీఫ్: గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని, ప్రస్తుత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు విడుదల చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి విమర్శించారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో రూ.1.43 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యూపీహెచ్‌సీ భవనం కోసం ఎర్రకుంట పరిసరాలలో రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు ఎర్రకుంట పరిసరాల్లోని 26, 27 వార్డులలో ఖాళీగా ఉన్న స్థలాలు నిర్మాణానికి ఏ మేరకు అనువుగా ఉంటాయా..? అని అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి హయాంలో పేదలకు విద్యనందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, గురుకులాలను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. మైనార్టీల కోసం ఏకంగా 200ల గురుకుల పాఠశాలలు, కళాశాలలు నడిపించామన్నారు. ప్రస్తుతం గురుకులాల్లో కలుషిత ఆహారంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పహాడీషరీఫ్‌లో పాఠశాల భవన నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయగా, ఎన్నికల కారణంగా పనులు ప్రారంభం కాలేదని, అదే ప్రాంతంలో ఆ నిధులతో పాఠశాల భవనాన్ని నిర్మించాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో నాలుగేళ్ల వ్యవధిలో 13 బస్తీ దవాఖానాలు, ఏడు యూపీహెచ్‌సీలు మంజూరు చేశామని గుర్తుచేశారు. అందరికీ అనువుగా ఉండేలా యూపీహెచ్‌సీ కోసం 15 రోజుల్లో స్థలాన్ని ఎంపిక చేసి.. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. లక్షకుపైగా జనాభా కలిగిన ఈ మున్సిపాలిటీకి మాజీ మంత్రి హరీశ్‌రావు స్వయంగా వచ్చి 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారని, త్వరలోనే ఆ ఆస్పత్రి భవనాన్ని కూడా నిర్మిస్తామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో జల్‌పల్లి కమిషనర్ బి.వెంకట్రామ్, బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి, అర్బన్ ప్రైమరీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి డాక్టర్ వినోద్‌కుమార్, మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, బీఆర్‌ఎస్ నాయకులు కైసర్ బామ్, షర్ఫుద్దీన్ హామెద్, షేక్ అఫ్జల్, పల్లపు శంకర్, యంజాల అర్జున్, అలీ మస్నూరీ, అబ్దుల్లా గాలేబ్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రకుంటలోని బోడిగుట్టపై స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఘనంగా విశ్వకర్మ జయంతి



మహేశ్వరం: అమీర్‌పేట్‌లో హోమం చేస్తున్న విశ్వకర్మలు

మహేశ్వరం: మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం విశ్వకర్మలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు, విశ్వకర్మ హోమాలు నిర్వహించారు. ఉదయం విశ్వకర్మ భగవాన్‌కి, యంత్రాలు, పనిముట్లకు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా విశ్వకర్మ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో అమీర్‌పేట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్ల కుమారాచారి, ఉపాధ్యక్షుడు పసునూరి వెంకటచారి, ప్రధాన కార్యదర్శి పసునూరి వెంకటచారి, కోశాధికారి రామోజిచారి, శేఖర్‌చారి, సలహాదారులు నారాయణచారి, విజయ్‌కుమార్‌చారి, ప్రచార కార్యదర్శి వడ్ల చారి, బ్రహ్మంగారి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పసునూరి కనకచారి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కాసోజు ప్రశాంత్‌చారి ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు రామకృష్ణాచారి, సిరిగిర జంగాచారి, కాసోజు శివకుమార్‌చారి, దేవోజు శివలింగాచారి, సిరిగిరి అనంతచారి, వింజమూరి పాండురంగాచారి, కాసోజు వీరాచారి, బత్తోజు శంకరయ్యచారి, రాజుచారి పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఘనంగా పూజలు

తుక్కుగూడ: శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: బేగంపేటలో ఊరేగింపు చేపట్టిన విశ్వకర్మ సంఘం నాయకులు



తుక్కుగూడలో..

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

17నే తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం

కందుకూరు: నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిన సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన రోజని బీజేపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ పుట్టిన రోజును పురస్కరించుకొని బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తేరటి లక్ష్మణ్‌ముదిరాజ్, సాధ మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతిపాండు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

బడంగ్‌పేట్: దేశ ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బడంగ్‌పేటలోని పెద్ద గణేశ్ చౌరస్తా వద్ద బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్వచ్ఛందంగా యువకులు, బీజేపీ నాయకులు ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్, పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మీర్‌పేటలో రక్తదాన శిబిరం చేస్తున్న నాయకులు

సరూర్‌నగర్‌లో..

హుడాకాంప్లెక్స్: ప్రధాని మోదీని చూసి యావత్ భారత జాతి గర్విస్తోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరుట్ల సురేష్‌కుమార్ అన్నారు. బీజేపీ జిల్లా చైతన్య భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సరూర్‌నగర్ డివిజన్ హుడాకాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జాతీయ నాయకుడు పేరాల శేఖర్‌జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములుయాదవ్, ధీరజ్‌రెడ్డి, ఆర్‌కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, జిల్లా పక్వాడా కో-కన్వీనర్ కరుణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: మీర్‌పేట చౌరస్తాలో బీజేపీ కార్పొరేషన్-1 అధ్యక్షుడు భిక్షపతిచారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ హాజరై మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా యువతి యువకులు అధిక సంఖ్యలో రక్తదానం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు రవినాయక్, తిరుపతిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు



హుడాకాంప్లెక్స్: రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులు



బడంగ్‌పేట్: రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులు



కందుకూరు చౌరస్తాలో రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు